సాక్షి
కర్నూలు

శుక్రవారం, 5, మే, 2023



శ్రీమఠంలో హైకోర్టు జడ్జి

మంత్రాలయం రూరల్: శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు ఏపీ హైకోర్టు జడ్జి శ్యామ్ సుందర్ మంత్రాలయం చేరుకున్నారు. ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ స్వాగతం పలికారు.



ఘనంగా మాచదేవ జయంతి

కౌతాళం: మడివాళ్ల మాచదేవ జయంతి వేడుకలు గురువారం కౌతాళంలో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపులో వీరభద్ర స్వామి వేషధారి అలరించారు.



చెక్‌పోస్టుల్లో తనిఖీలు

ఆదోని రూరల్: కర్ణాటక ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు చెక్‌పోస్టుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎన్నికలు పూర్తయ్యేంత వరకు తనిఖీలుంటాయని డీఎస్పీ వినోద్‌కుమార్ తెలిపారు.

న్యూస్‌రీల్

మంత్రి బుగ్గనను కలిసిన ఎస్పీ



కర్నూలు: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని గురువారం కర్నూలు బి.క్యాంప్‌లోని పోలీస్ అతిథి గృహంలో ఎస్పీ కృష్ణకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతి భద్రతలు, ఇతర సమస్యలపై ఇరువురూ కాసేపు చర్చించారు.

పనుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

- డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి

కోడుమూరు రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు పనులు కల్పించడంలో నిర్లక్ష్యాన్ని సహించబోమని డ్వామా పీడీ అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటగిరి, ఎర్రదొడ్డి గ్రామాల్లో చెక్‌డ్యాం, పంట కాలువల్లో పూడికతీత పనులను గురువారం ఆయన పరిశీలించారు. మండలంలో ప్రస్తుతం 3,800 మంది కూలీలు మాత్రమే పనుల్లోకి వస్తున్నారని, ఈ సంఖ్యను మరింత పెంచాలని ఏపీఓ రమాదేవి, ఈసీ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఎండల దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనుల్లోకి రావడంతో పాటు, పని గంటల సంఖ్యను పెంచుకోవాలన్నారు. ప్రభుత్వ కొలతల ప్రకారం పనులు చేస్తే రోజు వారి వేతనం రూ.272కు తగ్గకుండా వస్తుందన్నారు.

టీడీపీ నాయకుల విద్యుత్ చౌర్యం

- విజిలెన్స్ దాడుల్లో వెలుగులోకి

మద్దికెర: మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఇద్దరు టీడీపీ నాయకులు విద్యుత్ చౌర్యానికి పాల్పడ్డారు. విజిలెన్స్ అధికారుల దాడుల్లో గురువారం ఈ విషయం వెలుగులోకి వచ్చింది. టీడీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, అదే పార్టీ నాయకుడు చంద్ర ఇంటికి విద్యుత్ మీటర్లు ఉన్నాయి. అయితే వీరు వైర్లకు కొక్కాలు తగిలించి అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారు. వీరితోపాటు మరో ముగ్గురు రంగన్న, బలరాముడు, మీనాక్షి సైతం విద్యుత్ చౌర్యం చేస్తున్నట్లు గుర్తించారు. మొత్తం ఐదుగురిపై కేసు నమోదు చేసి, ఆ వివరాలను లైన్‌మ్యాన్ ఆంజనేయులుకు విజిలెన్స్ అధికారులు తెలియజేశారు.

నేడు కూడా పింఛన్ల పంపిణీ

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లాలో పింఛన్ల పంపిణీ 99 శాతం పూర్తయింది. బయోమెట్రిక్ (వేలిముద్రలు పడని వారికి, ఐరిష్(కళ్ళు) నమోదు కాని వారికి ప్రస్తుతం ఆర్‌బీఐఎస్ ద్వారా ముఖ గుర్తింపు(ఫేస్ ఐడెంటిఫికేషన్) ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం కూడా పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ-వైకేపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటసుబ్బయ్య తెలిపారు. కర్నూలు జిల్లాలో 2,38,165 పింఛన్లు ఉండగా 4వ తేదీ సాయంత్రం 6 గంటల సమయానికి 2,34,190 పింఛన్లు పంపిణీ చేశారు. కర్నూలు జిల్లాలో 98.33 శాతం పంపిణీ జరిగింది. నంద్యాల జిల్లాలో 2,15,670 పింఛన్లు ఉండగా, 98.37 శాతంతో 2,12,450 పింఛన్ల పంపిణీ పూర్తయింది.

నావికా దళంలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం


కర్నూలు(హాస్పిటల్): భారత నావికాదళంలో 242 షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ పోస్టులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమాధికారి పీవీ రమణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్‌లో 150, టెక్నికల్ బ్రాంచ్‌లో 80, ఎడ్యుకేషన్ బ్రాంచ్‌లో 12 పోస్టులు భర్తీ చేస్తున్నారన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థుల వయస్సు, విద్యార్హతలు, ఇతర వివరాలకు https://www.joinindiannavy.gov.inను సందర్శించాలన్నారు.

కారుణ్య అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు

కర్నూలు(రాజ్‌విహార్): ప్రజా రవాణా శాఖ (ఆర్టీసీ)లో కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం కర్నూలు సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. వంద మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్, లాంగ్ జంప్‌లో అభ్యర్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. కడప జోన్ పరిధిలోని కర్నూలు, వైఎస్ఆర్, అనంతపురం జిల్లాల నుంచి 109 మంది హాజరు కాగా ఇందులో 39 మంది కర్నూలు జిల్లా అభ్యర్థులు ఉన్నారు. జిల్లా ప్రజా రవాణా శాఖాధికారి టి. వెంకటరామం పర్యవేక్షణలో డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజినీరు రజియా సుల్తానా, డిప్యూటీ చీఫ్ పర్సనల్ మేనేజరు రాజా గజలక్ష్మి, పీఓ చంద్రాయుడు, విజిలెన్స్ అధికారి ధర్మతేజ సమక్షంలో ఈ పరీక్షలు నిర్వహించారు.

చేనేత.. ఆధునికత కలబోత!

- అధునాతన వస్త్రాల తయారీకి పరికరాలు
- నేడు పంపిణీ చేయనున్న అధికారులు
- టీడీపీ హయాంలో చతికిలపడిన చేనేత రంగం
- వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం రాకతో జీవం
- నేతన్న నేస్తం ద్వారా రూ.37.95 కోట్ల పంపిణీ
- ఆదోని, ఎమ్మిగనూరుల్లో ప్రత్యేక క్లస్టర్లు



చేనేత కార్మికులకు పంపిణీ చేయనున్న అధునాతన మోటరైజ్డ్ లిఫ్టింగ్ యంత్రం

కర్నూలు(అగ్రికల్చర్): రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహంతో జిల్లాలో చేనేత పరిశ్రమ అభివృద్ధి చెందుతోంది. అధునాతన హంగులను అద్దుకుంటోంది. 2014-19 మధ్య మరమగ్గాలతో పోటీ పడలేక చేనేత రంగం చతికిల పడింది. బ్యాంకుల నుంచి సహకారం కూడా లోపించింది. నాడు అధికారంలో ఉన్న టీడీపీ ప్రభుత్వం సైతం చేనేత కార్మికులను పట్టించుకోలేదు. ప్రభుత్వం తరఫున ఒక్కటంటే ఒక్కటి కూడా చెప్పుకోదగిన కార్యక్రమం చేపట్టలేదు. 2018 ఆగస్టు 7న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేనేతకారుల సంక్షేమానికంటూ 5 జీవోలు ఇచ్చి ఒక్కటీ అమలు చేయలేదు. దీంతో ఒకప్పుడు ఉమ్మడి జిల్లాలో దాదాపు 25 వేల మగ్గాలతో ఉన్న చేనేత పరిశ్రమ ఆరు వేలకు పడిపోయింది.

వైఎస్సార్ నేతన్న నేస్తంతో చేనేతకు జీవం

చేనేత పరిశ్రమ చుట్టూ నీలినీడలు అలుముకున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం.. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం పరిశ్రమకు జీవం పోసింది. రాజకీయాలకు అతీతంగా..అర్హత కలిగిన ప్రతి చేనేత కుటుంబానికి నెలకు రూ.2,000 ప్రకారం ఏడాదికి రూ.24వేల చొప్పున ఒకేసారి అందజేస్తోంది. ఇప్పటి వరకు నాలుగేళ్లుగా అందజేసిన సర్కారు ఈ ఏడాది జూలై నెలలో 5వ విడత నిధులను విడుదల చేయడానికి కసరత్తు చేస్తోంది. నేతన్న నేస్తం కింద ఆర్థిక ప్రయోజనం పొందిన కుటుంబాలు చేనేత పరిశ్రమలో రాణిస్తున్నాయి. దీంతో చేనేత మగ్గాల సంఖ్య 15 వేలకు చేరడం విశేషం. ప్రతి చేనేత కుటుంబం కనిష్టంగా రూ. 8 వేలు మొదలు కొని రూ.20 వేల వరకు ఆదాయం పొందుతోంది. మరోవైపు ముద్ర కింద బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పిస్తుండటం విశేషం.



ఈమె పేరు భరిణి లక్ష్మి. ఎమ్మిగనూరుకు చెందిన చేనేత కార్మికురాలు. ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ నేతన్న నేస్తం ఈమెకు వరమైంది. నాలుగేళ్లలో రూ.96 వేల ప్రయోజనం లభించింది. ఈ సాయంతో మగ్గాలను అభివృద్ధి చేసుకుని రాణిస్తున్నారు. అంతేగాక చేనేతలో ఆధునిక వస్త్రాల తయారీకి చేనేత క్లస్టర్ కింద మోటరైజ్డ్ లిఫ్టింగ్ డివైజ్ 2 వీలర్ కూడా మంజూరైంది. 2018-19కి ముందు చేనేత ద్వారా నెలకు మూడు, నాలుగువేలు కూడా సంపాదించలేక పోయిన తాము ఇప్పుడు నెలకు సగటున రూ.10వేలకు పైగా ఆదాయం పొందుతున్నామని ఈమె సంతోషం వ్యక్తం చేశారు.



ఈ చిత్రంలో కనిపించే మహిళ పేరు గుడిపాటి శారద. ఆదోనికి చెందిన చేనేత కార్మికురాలు. వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి రూ. 24 వేలు చొప్పున 4 ఏళ్లుగా అందజేస్తున్న ఆర్థిక సాయంతో పరిశ్రమను అభివృద్ధి చేసుకున్నారు. ప్రతి నెలా కనీసం 4 పట్టు చీరలు నేసి మాస్టర్ వీవర్‌కు సరఫరా చేస్తారు. ఒక్కో చీరకు రూ.4000 ప్రకారం చెల్లిస్తారు. ఈ ప్రకారం నెలకు కనీసం రూ.16,000 ఆదాయం పొందుతున్నారు. చేనేతల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని ఈమె తెలిపారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైఎస్సార్ నేతన్న నేస్తం కింద లబ్ధిపొందిన కుటుంబాల వివరాలు

సంవత్సరం	చేనేత కుటుంబాలు	లబ్ధిపొందిన మొత్తం(రూపాయల్లో)
2019-20	3,998	9,59,52,000
2020-21	3,991	9,57,84,000
2021-22	3,721	8,93,04,000
2022-23	4,105	9,95,20,000
మొత్తం	15,815	37,95,60,000

ఆదోని, ఎమ్మిగనూరు చేనేత క్లస్టర్లలో పంపిణీ చేసే పరికరాల వివరాలు

యంత్రపరికరం పేరు	పరికరాల సంఖ్య	ఒకదాని విలువ (రూపాయల్లో..)	మొత్తం విలువ (రూపాయల్లో..)
మోటరైజ్డ్ లిఫ్టింగ్ డివైజ్	130	20,300	26,39,000
2 వీలర్ 240 హెక్స్ జాకార్డ్స్	40	18,500	7,40,000
ఫ్రేమ్‌లూమ్స్	78	30,000	23,40,000
వార్పింగ్ మిషన్	1	60,000	60,000
మొత్తం	249		57,79,000

ఆధునిక సొగసులు



పంపిణీకి సిద్ధంగా ఉన్న దోనెలు

చేనేత రంగం ఆధునిక బాట పట్టనుంది. సంప్రదాయ వస్త్రాల తయారీకి స్వస్తి పలికి ఆధునాతన, కొత్త, కొత్త డిజైన్‌లతో చేనేత వస్త్రాల తయారీకి రంగం సిద్ధం చేశారు. సమీకృత చేనేత అభివృద్ధి పథకం కింద ఆదోని, ఎమ్మిగనూరుల్లో ప్రత్యేకంగా చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఆధునాతన వస్త్రాల తయారీ కోసం ఒక్కో క్లస్టరుకు ఒక్కో డిజైనర్‌ను ప్రభుత్వం నియమించింది. వీరు పట్టు చీరలు, ఇతర వస్త్రాలకు సంబంధించి 120 నుంచి 150 వరకు లేటెస్ట్ డిజైన్‌లను రూపొందించారు. ఇందుకు అనుగుణంగా చేనేత వస్త్రాల తయారీకి ప్రభుత్వం ఆధునాతన యంత్రాలు, పరికరాలను 90 శాతం సబ్సిడీతో పంపిణీ చేయనుంది. మొదటి విడతకు సంబంధించి శుక్రవారం ఆదోనిలో రూ.30.41 లక్షల విలువ చేసే మోటరైజ్డ్ లిఫ్టింగ్ డివైజ్(2వీలర్), 240 హుక్స్ జాకార్డ్స్, ఫ్రేమ్ లూమ్స్ పంపిణీ చేయనున్నారు. వారం రోజుల వ్యవధిలో ఎమ్మిగనూరులో కూడా అధునాత పరికరాలను పంపిణీ చేయనున్నారు.

90 శాతం సబ్సిడీతో పరికరాలు



వైఎస్సార్ నేతన్న నేస్తం చేనేతను అభివృద్ధి చేసుకునేందుకు చక్కటి అవకాశం కల్పిస్తోంది. నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లాలో చేనేత కుటుంబాలకు రూ.37.94 కోట్ల ప్రయోజనం కలిగింది. అంతేగాక చేనేత క్లస్టర్ల ద్వారా పరిశ్రమను ఆధునిక బాట పట్టిస్తున్నాం. సమీకృత చేనేత అభివృద్ధి పథకం కింద ఆదోని, ఎమ్మిగనూరుల్లో ప్రత్యేక చేనేత క్లస్టర్లు ఏర్పాటు చేశాం. ఈ క్లస్టర్లలో చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీతో ఆధునాతన యంత్రాలు, ఇతర పరికరాలుఇస్తున్నాం.

– హరికృష్ణ, ఏడీ,చేనేత జౌళి శాఖ

కోర్నపల్లె సమీపంలో బయటపడిన గుహ

- గుండం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో గుర్తించిన భక్తులు



గుహ ముఖ ద్వారం వద్ద రాళ్లను తొలగిస్తున్న దృశ్యం

కొలిమిగుండ్ల: అంతర్జాతీయ ఖ్యాతి పొందిన బెలుం గుహలు ఉన్న మండలంలోనే మరో గుహ బయటపడింది. కోర్నపల్లె గ్రామానికి మూడున్నర కిలో మీటర్ల దూరంలో ప్రకృతి రమణీయత మధ్య పురాతన గుండం ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి విగ్రహాన్ని వ్యాస మహర్షి ప్రతిష్ఠించినట్లు ప్రతీతి. ఈ ఆలయానికి పైభాగాన కొండపై సుమారు కిలో మీటరు దూరంలో వందల ఏళ్ల నాటి గుహ వెలుగు చూసింది. కొన్నేళ్ల క్రితం కోర్నపల్లె, అబ్దులాపురం గ్రామస్తులు గుర్తించినా పట్టించుకోలేదు. రెండు రోజుల నుంచి గ్రామస్తులతో పాటు భక్తులు గుహ ముఖ ద్వారం వద్దనున్న పెద్ద బండరాళ్లు తొలగిస్తున్నారు. లోపల కొంత దూరం వెళ్లాక చాలా విశాలంగా ఉందని స్థానికులు తెలిపారు. సుమారు అర కిలోమీటర్ దూరం వరకు టార్చిలైట్ల సాయంతో లోపలకు వెళ్లొచ్చామని, గుహ లోపల పెద్ద సంఖ్యలో గబ్బిలాలు ఉన్నాయని వెల్లడించారు. గుహ పైభాగంలో రావిచెట్టు ఉంది. ముందు భాగంలో వర్షం కురిస్తే కొండల పైభాగం నుంచి జలధార ప్రవహిస్తూ ప్రకృతి ప్రేమికులను ఈ ప్రాంతం ఆకట్టుకుంటోంది.

పెద్దాసుపత్రికి రూ.20 కోట్ల వైద్యపరికరాలు

- వైద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట
- ఫ్యామిలీ డాక్టర్ విధానంతో గ్రామస్థాయిలో నాణ్యమైన వైద్యసేవలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని



ఆసుపత్రిలో యూజీ ఉమెన్స్ హాస్టల్ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు విడదల రజని, బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు హాఫీజ్‌ఖాన్, కాటసాని తదితరులు




క్యాజువాలిటీలో రోగిని పరామర్శిస్తున్న మంత్రి విడదల రజని

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాగ్నోస్టిక్ బ్లాక్‌కు రూ.20కోట్ల విలువైన పరికరాలను మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ప్రకటించారు. గురువారం ఆమె కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.12.90కోట్లతో నిర్మించిన డయాగ్నోస్టిక్ బ్లాక్‌ను, రూ.4.50కోట్లతో నిర్మించిన మహిళా పీజీ హాస్టల్ భవనాలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం వారిద్దరూ కలిసి రూ.120కోట్లతో నిర్మిస్తున్న స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సెంటర్ పనులను పరిశీలించారు. ఆ తర్వాత క్యాజువాలిటీలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. క్యాజువాలిటీ, ప్రసూతి విభాగాల్లో చికిత్స పొందుతున్న ప్రతిరోగిని పలకరించి వైద్యసేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. న్యూ బార్న్ బేబీస్ వార్డుకు సంబంధించి తక్కువ బరువుతో పుట్టిన పిల్లల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించి తగిన వైద్యం అందించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని ధన్వంతరి హాలులో హెచ్‌వోడీలు, ప్రొఫెసర్లతో మంత్రి విడదల రజని సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన డయాగ్నోస్టిక్ బ్లాక్‌ను సరైన పద్ధతిలో నిర్వహించుకోవాలన్నారు. మహిళా పీజీ హాస్టల్‌లో 32 గదులను, డైనింగ్ హాలు, కిచెన్‌ను విద్యార్థులకు అనుకూలంగా ఉండేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కర్నూలు మెడికల్ కాలేజీకి అనుబంధంగా రాష్ట్రస్థాయి క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.120కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న తొలి రాష్ట్ర స్థాయి క్యాన్సర్ ఆసుపత్రి ఇదేనని, త్వరలో అందుబాటులోకి రానుందన్నారు.

- కర్నూలు ఎంపీ డాక్టర్ ఎస్. సంజీవకుమార్ మాట్లాడుతూ జూనియర్ డాక్టర్లు మూడు నెలల పాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఇందుకు సరైన రవాణా, వసతి సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీ ల్యాడ్ నుంచి రూ.24లక్షలతో నాలుగు ఎలక్ట్రిక్ బ్యాటరీ వాహనాలు, వైద్యకళాశాలకు రూ.40 లక్షలతో 34 మంది సామర్థ్యంతో కూడిన ఏసీ బస్సు, రూ.20లక్షలతో ఆసుపత్రికి అవసరమైన ఏసీ అంబులెన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్కిల్ ల్యాబ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలకు 16 అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా రాష్ట్రవ్యాప్తంగా 187 పోస్టులు మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ట్రామాకేసులు ఎక్కువగా వస్తాయని, అందుకు అవసరమైన అప్‌డేటెడ్ ట్రామా కేంద్రాన్ని మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు.
- పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆరోగ్యశ్రీ కింద రోగులను తప్పనిసరిగా ప్రైవేటు ఆసుపత్రుల్లో చేర్చుకునేలా చూడాలని, అలా చేర్చుకోని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించి, సదుపాయాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు.
- కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ మాట్లాడుతూ జిల్లాలోనే అత్యుత్తమైన వైద్యసేవలను అందించేది కేవలం ప్రభుత్వ సర్వజన వైద్యశాల అన్నారు. ఆర్థోపెడిక్, ట్రామాకేర్ కేంద్రానికి సంబంధించి కేంద్రం పరిధిలో ఉందని, అందుకు ఎంపీ డాక్టర్ సంజీవకుమార్ కృషి చేయాలని కోరారు. క్యాజువాలిటీపై దృష్టి సారించి దాని బలోపేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి ఆవరణలో పందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో స్ట్రెచ్చర్స్, వీల్‌చైర్స్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. మార్చురీని బలోపేతం చేయాలన్నారు.
- అకడమిక్ డీఎంఈ డాక్టర్ సత్యవరప్రసాద్ మాట్లాడుతూ విశాఖపట్టణం, గుంటూరు, కర్నూలు ఆసుపత్రుల్లో ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ముఖ్యంగా ప్రజాప్రతినిధులు కూడా వైద్య అభివృద్ధికి ఎంతగానో కృషి చేయడంతో వారి పరిధిలో అవసరమున్న విధంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జూనియర్ డాక్టర్లకు సంబంధించి రవాణా అంశాన్ని పరిష్కరించడంతో పాటు వసతి సదుపాయాన్ని కూడా వైద్య ఆరోగ్య పరిషత్ వారి నుంచి అందిస్తామని హామీ ఇచ్చారు.
- కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఏపీఎంఎస్ఐడీసీ ఎండీ మురళీధర్‌రెడ్డి, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈ రాజగోపాల్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ బి. రామగిడ్డయ్య, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సుధాకర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జి. నరేంద్రనాథ్‌రెడ్డి, డీఐఓ డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్, కార్పొరేటర్లు కైప పద్మలతారెడ్డి, విజయలక్ష్మి, హర్షపర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌యూలో నిధుల మళ్లింపు నిజమే!

- సీఐడీ విచారణకు పాలకమండలి తీర్మానం
- వర్సిటీలో ఫేక్ సర్టిఫికెట్లతో పనిచేస్తున్న పది మందిపై క్రిమినల్ కేసులు
- అడ్మిషన్స్ డైరెక్టర్‌ను సస్పెండ్ చేస్తూ వర్సిటీ ఈసీ తీర్మానం



రాయలసీమ యూనివర్సిటీ

కర్నూలు(సిటీ): రాయలసీమ యూనివర్సిటీలో నిధుల మళ్లింపు నిజమేనని తేలింది. ఈ ఘటనపై సీఐడీ విచారణకు ఆదేశిస్తూ పాలకమండలి తీర్మానం చేసింది. గురువారం ఆర్‌యూ పాలకమండలి సమావేశం ఆన్‌లైన్‌లో నిర్వహించారు. విజయవాడ నుంచి ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలారావు, ఏపీ ఉన్నత విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆర్‌యూ వీసీ ఆచార్య ఆకెపోగు ఆనందరావు, ఇతర ఈసీ సభ్యులు పాల్గొన్నారు. వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగంలో చోటుచేసుకున్న నిధుల మళ్లింపుపై, నాన్ టీచింగ్ విభాగంలో ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందిన వారిపై చర్చించారు. వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్‌గా ఎం.ఇ.రాణి సుమారు మూడేళ్లు పనిచేశారు. ఇటీవల ఈ విభాగంలో నిధుల మళ్లింపుపై ప్రచారం జరగడంతో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ నలుగురితో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ చైర్మన్‌గా రిజిస్ట్రార్ సుందరానంద పుచ్చ, సభ్యులుగా ప్రొఫెసర్లు సంజీవరావు, మధుసూదన్ వర్మ, ఎన్‌టీకే నాయక్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్ వెంకటేశ్వర్లు ఉన్నారు. వీరు విచారణ జరిపి నిధుల మళ్లింపు వాస్తవమేనని వీసీకి నివేదిక అందజేశారు. ఈ నివేదిక ప్రకారం రూ.72,60,000 నిధులు డైరెక్టర్ తన సొంత ఖాతాలోకి మళ్లించుకున్నట్లు గుర్తించారు. ఇందులో సుమారుగా రూ.8 లక్షలు తిరిగి డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగానికి జమ అయినట్లు నివేదికలో పొందుపరిచారు. ఈ నివేదికపై పాలకమండలి సమావేశంలో ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సదరు ప్రొఫెసర్‌ను సస్పెండ్ చేయాలని, అదే విధంగా బహిరంగ విచారణకు రిటైర్డ్ ఆడిటర్ కన్నన్‌దాస్, ఉషారాణి (ఎస్వీ యూనివర్సిటీ ఆడిటర్), ఎన్వీ రెడ్డి (కాకినాడ జేఎన్‌టీయూ రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్) నియమించారు. నిధుల మళ్లింపుపై సీఐడీతో విచారణ చేయించేందుకు సమావేశంలో తీర్మానం చేశారు.

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు

రాయలసీమ యూనివర్సిటీ 2008లో ఏర్పాటైంది. ఆ తర్వాత వర్సిటీలో జరిగిన నాన్ టీచింగ్ నియామకాల్లో కొంతమంది నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారు. విద్యార్హతల ధృవీకరణపై గత ఏడాది సెప్టెంబర్ నెలలో వర్సిటీ రిజిస్ట్రార్ జిల్లా విద్యాశాఖ అధికారికి లేఖ రాశారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు విచారణ చేసి ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రస్తుతం పది మంది నాన్ టీచింగ్ ఉద్యోగులపై మొదటగా క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు ఈసీ తీర్మానం చేసింది. కేసుల నమోదు అనంతరం ఆ ఉద్యోగులను తొలగించి ఇన్నేళ్లుగా వారు పొందిన వేతనాలను సైతం రికవరీ చేసే అవకాశముంది.

నిబంధనలకు లోబడే నిధుల ఖర్చు

వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ విభాగంలో నిబంధనలకు లోబడే నిధులు ఖర్చు చేశామని ప్రొఫెసర్ ఎం.ఇ.రాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2020-21, 2021-22, 2022-23 విద్యా సంవత్సరంలో ఖర్చు అయిన లావాదేవీలు తీసివేయకుండానే విచారణ కమిటీ రూ.64 లక్షలు నిధులు దుర్వినియోగం అయినట్లు తనపై నివేదిక ఇవ్వడం దుర్మార్గమని పేర్కొన్నారు.

పీఎఫ్‌ఎంఎస్ ఖాతాలను సరి చూసుకోండి

కర్నూలు(అర్బన్): జిల్లాలోని గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు నేరుగా జమ అయ్యేందుకు వీలుగా గత ఏడాది యూనియన్ బ్యాంకుల్లో ప్రారంభించిన పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(పీఎఫ్‌ఎంఎస్) ఖాతాలను సరి చూసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో పీఎఫ్‌ఎంఎస్ సిస్టమ్ ద్వారా నిధులను జమ చేస్తామని చెప్పినా, పలు కారణాల వల్ల పాత పద్ధతిలో సీఎఫ్‌ఎంఎస్ అమలైందన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే ఆర్థిక సంఘం నిధులు పీఎఫ్‌ఎంఎస్ ద్వారా నేరుగా ఆయా గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ కానున్నాట్లు పీఆర్‌అండ్‌ఆర్‌డీ ఉన్నతాధికారులు తెలిపారన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల జరిగిన డీఆర్‌సీ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కూడా చెప్పారన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా ఖాతాలను సంబంధిత సర్పంచులు పరిశీలించుకోవాలని, ఒకవేళ ఖాతాలు యాక్టివేషన్‌లో లేకుంటే ఫారం 60లో వివరాలను నమోదు చేసి బ్యాంకులో అందజేయాలన్నారు. ఇంకా డిజిటల్ కీ తీసుకోని గ్రామ పంచాయతీలు వెంటనే ఎన్‌ఐసీ అధికారులను సంప్రదించాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ (జీపీడీపీ) ఈ నెల 5 నాటికి అప్‌లోడ్ చేయకపోతే ఈఓఆర్‌డీలపై చర్యలు తప్పవన్నారు.

శునక రాజసం!



వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నా, వాతావరణం చల్లబడినా.. ఇప్పటికీ ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకరోజు వర్షం కురవడం, మరుసటి రోజు ఎండ ధాటికి ప్రజలు చెమటలు కక్కుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఓ శునకం ఏటీఎం కేంద్రాన్ని సేద తీరేందుకు అనువైన ప్రాంతంగా ఎంచుకుంది. నగరంలోని సెంట్రల్ ప్లాజాలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం కేంద్రం తలుపును ఎవరైనా తెరవగానే లోనికి వెళ్లి ఎంచక్కా ఇక్కడి ఏసీలో కునుకు తీస్తోంది.

– సాక్షి ఫొటోగ్రాఫర్, కర్నూలు

క్లుప్తంగా

విద్యుత్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- సమస్యలపై 7382614308కు ఫిర్యాదు చేయండి

కర్నూలు(రాజ్‌విహార్): గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో ఏర్పడే విద్యుత్ అంతరాయం నివారణ కోసం కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కర్నూలు ఆపరేషన్స్ ఎస్‌ఈ ఎం.ఉమాపతి పేర్కొన్నారు. బ్రేక్ డౌన్స్, ట్రిప్పింగ్స్, విద్యుత్ స్తంభాలు పడిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఇతర విద్యుత్ సమస్యలు తలెత్తితే వినియోగదారులు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7382614308కు ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో విద్యుత్ శాఖకు రూ.1.5 కోట్ల నష్టం వాటిల్లిందని వెల్లడించారు. బుధవారం రాత్రి వర్షం, పిడుగుపాటుకు గూళ్యం గ్రామంలోని సబ్ స్టేషన్‌లో ఉన్న పవర్ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయిందని, అలాగే కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 9.1 మీటర్ల పొడవైన స్తంభాలు 32, 8 మీటర్ల స్తంభాలు 341 పడిపోగా, 53 వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయినట్లు వెల్లడించారు. వీలైనంత త్వరగా కరెంటును పునరుద్ధరిస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు. ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కడా అంతరాయం లేకుండా సరఫరా అందిస్తున్నామన్నారు.

భూముల పరిశీలన



బలపనూరు గ్రామం వద్ద భూమిని పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

పాణ్యం: నంద్యాల జిల్లా ఏర్పాటుతో పోలీసు శాఖకు అవసరమైన భూములు కేటాయించేందుకు గురువారం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ, ఎస్పీ రఘువీర్‌రెడ్డి గురువారం భూములను పరిశీలించారు. పాణ్యం మండలం సుగాలిమెట్ట, బలపనూరు వద్ద ఉన్న వక్ఫ్‌బోర్డు భూములను పరిశీలించారు. పోలీసు కార్యాలయాలు, బెటాలియన్ తదితర ఏర్పాటు కోసం పోలీసు శాఖ నుంచి 20 ఎకరాల అవసరమని రెవెన్యూ శాఖకు ప్రతిపాదించినట్లు తహసీల్దార్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. వారి వెంట సర్వేయర్ నాగప్రసాద్, వీఆర్‌ఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

108లో గర్భిణి ప్రసవం



శిశువును చూపుతున్న 108 సిబ్బంది

గడివేముల: పురిటినొప్పులు వచ్చిన ఓ గర్భిణిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించింది. గని గ్రామానికి చెందిన హేమకు బుధవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108కి ఫోన్ చేశారు. 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి సకాలంలో చేరుకున్న 108 సిబ్బంది గర్భిణిని ఓర్వకల్లు సీహెచ్‌సీకి తరలిస్తుండగా హుసేనాపురం సమీపంలో మగ బిడ్డను ప్రసవించింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బంది రమేష్, చెన్నయ్యకు గర్భిణి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

జల్సాలకు అలవాటుపడి చోరీలు

- తొమ్మిది మంది దొంగల అరెస్టు
- రూ.4 లక్షల నగదు స్వాధీనం



దొంగలను అరెస్ట్ చూపుతున్న ఆదోని త్రీటౌన్ పోలీసులు

ఆదోని టౌన్: జల్సాలకు అలవాటుపడి చోరీలు చేసే ముఠాను గురువారం ఆదోని త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.4 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. త్రీటౌన్ సీఐ శ్రీరామ్ తెలిపిన వివరాల మేరకు.. తమ జేబులోని డబ్బును కాజేశారని ఏప్రిల్ 19వ తేదీన నెరుడప్పల గ్రామానికి చెందిన పెద్దయ్య, వందవాగిలికి చెందిన హుసేని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు తొమ్మిది మంది అనుమానాస్పదంగా కనిపించారు. వారి అదుపులోకి తీసుకుని విచారించగా బొమ్మలు, వెంట్రుకలు, పండ్ల వ్యాపారం ముసుగులో తామే చోరీలకు పాల్పడినట్లు అంగీకరించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, రాజకీయ నాయకుల సమావేశాలు జరిగిన ప్రాంతాల్లో పిక్‌పాకెటింగ్ చేస్తున్నట్లు చెప్పారు. వీరిని ఎమ్మిగనూరు బైపాస్ రోడ్డులో అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో అనంతపురం చంద్రబాబుకొట్టాలకు చెందిన పెద్దన్న, బుక్కరాయ సముద్రం గాంధీ నగర్‌కు చెందిన ఎరుకల చిన్నసుంకయ్య, అనంతపురం జిల్లాకు చెందిన మామిళ్ల వెంకటేష్, అనంతపురం సాయినగర్‌కు చెందిన ఎరుకల శ్రీనివాసులు, సత్యసాయి జిల్లా మారాల గ్రామానికి చెందిన ఎరుకల నారాయణస్వామి, అనంతపురం పట్టణానికి చెందిన ఎస్.వెంకటరాముడు, అనంతపురం బుద్ధప్పనగర్‌కు చెందిన శెట్టిలింగమయ్య, పులివెందులకు చెందిన మావిళ్ల ఎరుకలప్ప, వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురానికి చెందిన మల్లికార్జున ఉన్నారు. విలేకరుల సమావేశంలో ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

సీఎం కప్ పోటీల్లో ప్రతిభ



ఓవరాల్ రన్నరప్‌గా నిలిచిన కర్నూలు వెయిట్ లిఫ్టర్లు



పతకాలు సాధించిన కర్నూలు అథ్లెట్లు

కర్నూలు (టౌన్): తిరుపతిలో ఈనెల 1 నుంచి నిర్వహిస్తున్న ఏపీ సీఎం కప్ పోటీల్లో కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఓవరాల్ రన్నరప్‌గా నిలిచారు. వెయిట్ లిఫ్టింగ్‌లో జి. తులసి (49 కేజీలు, కాంస్యం) యం.పుష్పాంజలి (71 కేజీలు, కాంస్యం) నాగమణి (87 కేజీలు, వెండి) డిసి. వీరేష్ (55 కేజీలు, బంగారం) షాలీ అబ్దుల్లా (61 కేజీలు, బంగారం) బి. వీరేష్ (61 కేజీలు, కాంస్యం) కే. వీరేష్ (67 కేజీలు, వెండి) నరసింహ నాయక్ (96 కేజీలు, బంగారం) విజేతలుగా నిలిచారు. అలాగే అథ్లెటిక్స్‌లో సీ. దేవి (800 మీటర్ల పరుగు, బంగారం) రజియాబేగం (400 మీటర్లు, వెండి) మనీషా (లాంగ్‌జంప్, కాంస్యం) విజయం సాధించారు. పతకాలు సాధించిన క్రీడాకారులను స్టేడియం సీఈఓ రమణ, చీఫ్ కోచ్ నటరాజరావు అభినందించారు.

నేడు ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై సమావేశం


- కర్నూలు చేరుకున్న ఏపీఎఫ్‌పీఎస్ సెక్రటరీ



ఏపీఎఫ్‌పీఎస్ సెక్రటరీ చిరంజీవి చౌదరికి స్వాగతం పలుకుతున్న జిల్లా అధికారులు

కర్నూలు(అగ్రికల్చర్): ఆహారశుద్ధి పరిశ్రమల ఏర్పాటుపై శుక్రవారం కర్నూలులోని ఉద్యాన భవన్‌లో పొదుపు మహిళలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తారని జిల్లా ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమాదేవి తెలిపారు. సమావేశం నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ (ఏపీఎఫ్‌పీఎస్) సెక్రటరీ, మార్కెటింగ్, సహకార శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి గురువారం రాత్రి కర్నూలు చేరుకున్నారు. ఈయనకు మార్కెటింగ్ శాఖ ఏడీ నారాయణమూర్తి, జిల్లా సహకార శాఖ అధికారి రామాంజనేయులు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం కల్లూరు మండలం తడకనపల్లెలో పొదుపు మహిళలు నిర్వహిస్తున్న వెజిటబుల్ సోలార్ డ్రయర్స్ పనితీరును పరిశీలించి.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సమావేశం నిర్వహించనున్నారు.

డ్యాన్స్ చేస్తూ కుప్పకూలి..



మృతిచెందిన పుల్లయ్య

ఆళ్లగడ్డ: ఓ పెళ్లి బృందం ఊరేగింపులో డ్యాన్స్ చేస్తూ ఓ వ్యక్తి ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు. ఈ ఘటన గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని కర్ణమయ్య వీధిలో చోటుచేసుకుంది. బంధువుల వివాహంలో మేళతాళాల మధ్య డ్యాన్స్ చేస్తున్న పుల్లయ్య(28) గుండె పోటు రావడంతో కిందపడ్డాడు. వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య పుల్లమ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన మునిసిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు

కర్నూలు(సెంట్రల్): సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం విజయవాడలోని సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా రక్తహీనత నివారణ చర్యలను ముమ్మరం చేయాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసీడీఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎన్‌సీడీ సర్వేలో భాగంగా ఆధార్ మార్పులు చేయడానికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. వీసీలో మునిసిపల్ కమిషనర్ భార్గవ్‌తేజ, డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ ఎం.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

బైక్ మెకానిక్‌పై హత్యాయత్నం

కర్నూలు: అబ్బాస్ నగర్‌లోని గుజిరీ దుకాణం పక్కన మోటార్‌బైక్ మెకానిక్ దుకాణంలో ఉన్న నన్నూరు గ్రామానికి చెందిన వీరశేఖరప్పపై సమీప బంధువులు కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. వీరశేఖరప్ప చిన్నాన్న ఉమామహేశ్వరప్ప, ఆయన కుమారుడు రామేశ్వరప్పలు కలసి ఈ దాడికి పాల్పడ్డారు. వీరిరువురి మధ్య కొన్నేళ్లుగా ఆస్తి తగాదాలు ఉన్నాయి. ఇరవై ఏళ్ల క్రితం స్వగ్రామం నన్నూరు వదిలి వీరశేఖరప్ప శరీన్‌నగర్‌లో ఉంటూ మెకానిక్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అలాగే ఆయన చిన్నాన్న ఉమామహేశ్వరప్ప, కుమారుడు రామేశ్వరప్పలు సమీప కాలనీలోనే నివాసముంటున్నారు. ఆస్తి తగాదాలను దృష్టిలో పెట్టుకుని గురువారం తనపై హత్యాయత్నానికి పాల్పడినట్లు వీరశేఖరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాల్గవ పట్టణ ఎస్‌ఐ పెద్దయ్య నాయుడు తెలిపారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ధరలు (క్వింటల్‌కు రూ.లలో)

పంట	కనిష్టం	గరిష్టం
వేరుశెనగ	3,519	6,731
పొద్దుతిరుగుడు	4,409	4,429
ఆముదం	4,889	5,359
వాము	3,330	24,800
ఎండు మిర్చి	3,599	16,099
శనగలు	2,209	4,560
కందులు	1,508	8,019
మొక్కజొన్న	1,625	1,805
మినుములు	6,889	7,458

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WALK-IN INTERVIEW
Wanted Lady Teachers To Teach Pre Primary Montessori Trained Teachers
- Wanted Primary & Upper Primary High School all Subjects and PET's,
- Wanted Principal & Academic Incharges
Q: P.G. with B.Ed. desirable | Salary Negotiable
Interview Date : 08/05/2023, 09/05/2023, 10.00 A.M. onwards
NERAVATI ENGLISH MEDIUM SCHOOL
opp: Bharathamatha Temple, Tekke, Nandyal.
Contact : 96669 32203, 63029 50018

BALA ACADEMY
RAVINDRA HIGH SCHOOL
Near Atmakur Busstand, Park Road, Nandyal - 518501
Principal & Vice Principal :
Qly: B.Sc/B.A/M.Sc/M.A. - B.Ed with good experience
Principal Salary : up to 40K, Vice Principal Salary : up to 30K
Teachers All Subjects :
High School (IIT & Non-IIT) English, Maths, Physical Science, Biology, Social
Salary : up to 30K Basing on SUB & experience
Qly: B.Sc/B.A/M.Sc/M.A/M.Ed with B.Ed.
Primary Teachers :
(Classes : I-V) English, Telugu, Hindi, Maths, General Science, Social Studies,
Salary : up to 20K
Pre Primary Teachers :
Classes : Nursery, L.K.G., U.K.G., Mother Teacher Salary : up to 15K
Admin Supervisors :
Qly: Any Degree with experience, Salary : up to 20K
Accountant with 5 year experience in reputed Educational Institutions, PET's with B.P.Ed/D.P.Ed/M.P.Ed. Salary : up to 18K
Computer Operator :
Qly: Any degree with 5 Years experience. Salary : up to 18K
Good knowledge in Computer skills.
Walk-in-Interview on 06-05-2023 - 07-05-2023
Time : 10.00 A.M. to 5.00 P.M.
Contact - 99892 45029, 98498 15888
Send it your resumes: ravindrahighschoolndl@gmail.com

WALK - IN INTERVIEW
We require well qualified staff for the following posts
Pre-Primary Teachers — Nursery, LKG, UKG
(Mother Teachers with previous experience)
PRIMARY TEACHERS — I-V Classes
(Telugu, Hindi, English, Maths, EVS Subjects)
High School Teachers — VI-X Classes
(Telugu, Hindi, English, Maths, Science, social Subjects)
Note:- 1. Previous Experience & Communicative English is must.
2. Attend walk-in-interview. with all your certificates from 01-05-2023 to 10-05-2023 from 9.00 AM to 1. PM
3. A Demo class is must. 4. We also require : Lady Co-ordinators, Record Assistant, Lady PETs, Attenders, Computer operators,
Phone callers mail to : stmary669@gmail.com
ST.MARY'S HIGH SCHOOL
Nandikotkur,
Contact : 94402 56161, 82475 79305

AVR SCHOOLS
The Right Choice for IIT, Olympiad and Medicine Andhra Pradesh
Qualified and Experienced Faculty Required for Following Posts, Principals, Vice Principals, Pre-Primary, Primary, HighSchool Teachers P.E.Ts, Accountants, Campus Incharge, A.O. and Receptionists
Note: Candidates must bring their original certificates along with passport size photograph and necessary teaching aids in respective subject and languages.
Salary : Negotiable
INTERVIEW LOCATIONS:
ALLAGADDA : Date: 07.05.2023 Timings from 9:00 A.M to 5:00 PM
Venue : A.V.R. E.M. High School, Near RTC BusStand, Kadapa Road, Allagadda,8498059863, 8498059964.
PATTIKONDA : Date: 07.05.2023 Timings from 9:00 A.M to 5:00 P.M
Venue : A.V.R. E.M. High School, Hosur Road,Pattikonda 8498059904, 8498059921 Toll Free No. : 8498059947
E.Mail : avrcentraloffice@gmail.com
Note: For Principal Post send your Resume to mail

VIJAYA DIAGNOSTIC CENTRE
Hiring for - Kurnool, Nandyal & Wanaparthy Centres
WALK-IN
5 & 6 May, 2023 (Friday & Saturday)
Time: 10:00 am - 4:30 pm
- Sample Collection [Phlebotomists] (Min.Experience 1 year & Above) - DMLT / MLT / B.Sc-MLT
- X-Ray Technicians Male/Female (Exp. 1 year & Above) - DMIT / Diploma in X-Ray /B.Sc-Radiology
- CT & MRI Technicians Male/Female (Exp. 4 years & Above) - DMIT / Diploma in X-Ray / B.Sc-Radiology
- Lab Technicians - Bio Chemistry / Haematology / Clinical Pathology (Experience 2 to 10 years)
- Staff Nurses Female (Experience 1 to 2 years) - GNM / B.Sc-Staff Nurse
- Wheelchair Assistance Male (Experience 1 to 2 years)
- Patient Relationship Executives (Experience 1 to 2 years in Health Care) - Any Graduate / Post Graduate
- Front Office Executives (Experience 1 to 2 years) - Any Graduate / Post Graduate
- Typists (3 to 5 years Relevant Experience) - Graduate / Post Graduate
- Ultrasound Assistants - Female (Fresher or 1 to 2 years Experience) - Inter / Graduate
- Marketing Executives Male (Fresher or 1 to 2 years Experience) - Graduate / Post Graduate
Please carry your photograph, photocopies of your educational & experience certificates.
Vijaya Diagnostic Centre, Plot No.43/198, Old Rainbow Hospital Lane, NR Peta, Kurnool - 518004, Andhra Pradesh.
Ph: 91000 96499, 81210 11933 Email: careers@vijayadiagnostic.in
WEARING MASK IS MANDATORY FOR INTERVIEW | NO NIGHT SHIFTS

NARAYANA GROUP OF SCHOOLS
WALK-IN INTERVIEW for the following positions @ KURNOOL
PRINCIPAL: P.G. with B.Ed., min. 5 yrs. of exp. in CBSE or State School Admn.
VICE - PRINCIPAL: P.G./Graduate with B.Ed., min. 3 yrs. of exp. in Teaching cum Administration
ACADEMIC DEAN: Maths, Physics, Chemistry, Biology PG/Graduate, B.Ed. with Min. 2+ years of experience in Teaching cum Administration
HIGH SCHOOL TEACHERS: Maths, Biology, Physics, Chemistry, English, Telugu, Hindi & Social Studies PG/Graduate, B.Ed with Min. 2+ years of experience
PRIMARY TEACHERS (Female): P.G. / Graduate, B.Ed. / D.Ed., with min. 2+ years of experience
PRE-PRIMARY TEACHERS (Female): Graduate with Dip., in ECCE/NTT MTT/PPTT/B.Ed with 1+ yrs. of exp.
CO-ORDINATORS (HSC/PRIMARY/PP) - PG/Graduate, B.Ed. Willing to travel, having 2+ yrs. of exp. in Teaching cum Administration
High School: Maths, Chemistry, Physics, Biology
Primary: Maths, English, Social Science,
Pre-Primary: Relevant experience.
SOFT SKILLS TRAINER: P.G. / Graduate in English with relevant experience
ACTIVITY TEACHERS: Computer, Yoga, Karate, Dance, Music, Art & Craft, PET 1+ years of experience in Teaching
Librarian, DTP Operators, Wardens, Receptionist, Board Clerk with minimum 2 years of relevant experience
SALARY IS NEGOTIABLE
INTERVIEW PROCESS: WRITTEN TEST, DEMO CLASS, VIVA.
Walk-in on 06th & 07th May 2023
From 9:30 am to 5:30 pm
or mail your resume to: apschools.careers@narayanagroup.com
Walk-in with Original Certificates
NARAYANA e-TECHNO SCHOOL,
Road No.2, Venkata Ramana Colony, Near AP Tourism Hotel, Kurnool.
Ph: 7337336234, 7337336415, 8179880312, 8179880283

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

PARAMEDICAL

■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1347]

REAL ESTATE

PLOT FOR SALE

■ కర్నూలు గుత్తి రోడ్ తిరుమలగిరి టౌన్‌షిప్‌లో 3 సెంట్ల స్థలం ప్లాటు నెంబర్ 492 అమ్మబడును. సెల్: 90522 73756, 97038 41420, 93929 50888 [L-798959]

■ కర్నూలు-నంద్యాల నేషనల్ హైవేకు ఆనుకొని, ఎయిర్‌పోర్ట్ ఎంట్రెన్స్‌కు, ఓర్వకల్లు టౌన్‌కు సమీపంలో ఇండస్ట్రీయల్‌గా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో కమర్షియల్ 40 సెంట్లు (100'x175') స్థలం అమ్మబడును. 1 సెంటు 4.25 లక్షలు. ఓనర్ – 94410 71346 [L-799412]

■ Plot For Sale at Balaji Nagar, Kurnool. Near Bhashyam School. North Face (40x60) 5 1/2 Cents. No Agents/ Brokets. Whatsapp: 00965-67627887 [L-799410]

■ ఓర్వకల్లు-శకునాల సోలార్ పార్కు ప్రక్కన 30x40 (2.75 సెంట్లు) ఓపన్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సెంటు 1.10 లక్షలు మాత్రమే. సంప్ర: నితిక డెవలపర్స్ 98884 24222 [L-798953]

FLAT FOR SALE

■ కర్నూలు బళ్ళారి చౌరస్తాకు సమీపంలో శిల్పా నందనవనం అపార్ట్‌మెంట్‌లో 1160 SFT గల డబుల్ రూం ఫ్లాట్ అమ్మకమునకు కలదు. సంప్ర: 98852 53819 [L-799402]

SERVICES

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్, బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు వున్నవి, మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్ ట్రేడింగ్ కం. 73821 14647 [V-6126]

WANTED

■ Wanted Helpers (Boys). Salary: 10,000 +. Contact: Adil Collections, AbdullaKhan Estates, Kurnool. Cell: 80741 83760 [L-799401]

■ ఇండస్ ఇండ్ బ్యాంక్ నందు 2 వీలర్ లోన్స్ బిజినెస్ & రికవరీ చేయుటకు యువకులు కావలెను. అర్హత: 10th ఆ పైన, సంప్ర: ఎస్.వి.కాంప్లెక్స్, కర్నూలు. 97015 07389, 99593 40492 [L-798960]

■ కర్నూలుకు అతిదగ్గరలో గల రాగమయూరి గ్రీన్‌హిల్స్ నందు స్కార్పియోకి డ్రైవర్‌గా పనిచేయుటకు ఆసక్తిగలవారు వెంటనే సంప్ర: 73309 24873, 90105 01799 [L-798956]

■ శ్రీ సాయి హనుమ క్లినిక్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: సెంట్రల్ ప్లాజా, కర్నూలు. సెల్: 90594 39929, 82474 30412 [L-799403]

■ ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. అర్హత: ఇంటర్/ డిగ్రీ. జీతం+ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర: V.R. ప్లాజా, బిర్లా కాంపౌండ్, కర్నూలు. 90308 20894/895 [L-798955]

■ లేడీ టెలికాలర్స్ కావలెను. (ఆఫీస్/Work From Home) With Good Communication Skills జీతం: 8,000/- to 15,000/-. నియర్ గాయత్రి ఎస్టేట్స్, కర్నూలు. 96664 05019 [L-799404]

■ Wanted Experienced Teachers for all Subjects from VI to X Attend Interview on 08-05-23. Contact: 73862 45191, 73861 45192, Opp: Vaddegeri, KVR Gardens, KNL. [L-180]

■ SSC/INTER/ డిగ్రీ, ITI, డిప్లొమా (P/F) అయ్యి ఖాళీగా వున్న 39 స్త్రీ/పు లు కావలెను. జీ: 13 వేలు+ DA 6 వేలు+బోనస్+ఫ్రీ రూం. Opp: శ్రీనివాస టాకీస్, కల్లూరు రోడ్, కర్నూలు. 80748 16824 [L-799406]

■ విజయడైరీ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th, అడ్రస్: 3 టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, కర్నూలు. సంప్ర: 91547 32356 [L-799405]

■ 25 సెంట్ల ప్లాటు కేవలం రూ. 7 లక్షల 50 వేలు మాత్రమే. తక్కువ పెట్టుబడి ఎక్కువ భూమి అత్యధిక రాబడి సాయి ప్రాపర్టీస్ & ప్రాజెక్ట్స్ లిమిటెడ్. సంప్ర: 93901 67716 [L-799409]

■ రిటైర్డ్ పర్సన్స్, RMP వ్యాపారస్తులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, ఎల్ఐసి ఏజెంట్లకు సువర్ణ అవకాశం. ఎటువంటి పెట్టుబడి లేకుండా అధిక ఆదాయం పొందే సువర్ణావకాశం. సంప్ర: 93901 67716 [L-799408]

■ కర్నూలు ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ ఫ్లోర్ ఇన్‌చార్జ్, సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, అకౌంటెంట్ & క్యాషియర్స్. జీతం: 10,000/- నుండి 25,000/- వరకు. సంప్ర: 89853 59900 [L-799400]

■ ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం కల్గిన లేడీ టెలికాలర్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. కర్నూలు. సెల్: 94944 21947 [L-799407]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995984445 [HA-114]

■ Immediate requirement for Sales & Service GM, Sales Manager, Service Manager for Kadapa, Anantapur, Kurnool for commercial vehicles show room ✆ 92464 94959, 81422 24477 [B-143]

■ డైరెక్ట్ జాబ్ 18-50 సం॥ల మహిళలు మాకంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+ భోజనం, జీ॥ 16-30వేల వరకు. స్పాట్ జాయినింగ్. ఫోన్ : 8886733005 / 008 [HA-10830]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం : 15000 + ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786220]

■ బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph:7816010774 [H-781419]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank
స్పెషలైజ్డ్ ఎస్.ఎమ్.ఇ. బ్రాంచ్ (13397), ఇండస్ట్రియల్ ఎస్టేట్, కర్నూలు, ఏపి-518003. ఫోన్: 08518-230597
సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
[illegible]
తేది: 20-04-2023
ప్రదేశం: కర్నూలు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్